ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



టోల్ వసూళ్లపైనే దృష్టి



వాంకిడి టోల్‌ప్లాజా

- రహదారి మరమ్మతులు కరువు
- అడుగడునా గుంతలు...
- అధ్వానంగా జాతీయ రహదారి

వాంకిడి, ఆగస్టు 21: జిల్లాలో ఇటీవల నిర్మించిన నాలుగు వరుసల జాతీయ రహదారి పనుల్లో నాణ్యత లోపించింది. రహదారిపై అడుగడునా గుంతలు ఏర్పడ్డాయి. రోడ్డు నిర్మించి ఏడాది గడువక ముందే గుంతలమయంగా మారింది. జిల్లాలోని రేపల్లెవాడ నుంచి వాంకిడి మండలంలోని సరిహద్దు గోయేగాం వరకు నిర్మించిన రహదారి అధ్వాన్నంగా తయారైంది. కల్వర్టుల వద్ద నిర్మించిన వంతెనలు పలు చోట్ల కుంగిపోయి ప్రమాదకరంగా తయారు కాగా కొన్ని చోట్ల గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహనదారులు తీవ్రఇబ్బందులకు గురికావాల్సి వస్తోంది. టోల్ వసూళ్లపై ఉన్న శ్రద్ధ రోడ్డు నిర్మాణంపై కనపరచ్చడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. మంచిర్యాల జిల్లాకేంద్రం నుంచి కుమ రంభీం జిల్లా మహారాష్ట్ర సరిహద్దు లోని గోయేగాం వరకు 94 కిలోమీటర్లు నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి కేంద్రప్రభుత్వం శ్రీకారం చుట్టింది. వాంకిడి మండలం లోని మహారాష్ట్ర సరిహద్దు గోయేగాం వరకు 42కిలో మీటర్లు పను లకు రూ.1,141 కోట్లకు డీబీఎల్ కంపెనీ దక్కిం చుకుంది. 2017లో ప్రారంభించిన నిర్మాణ పనులు నత్తనడకగా సాగాయి. గడువు లోగా పూర్తి కాక పోగా గ్రామాల్లో సర్వీసు రహదారి, డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి కాకుండానే టోల్ ప్లాజాను ఏర్పాటు చేశారు.



వసూళ్లపైనే దృష్టి..

జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన టోల్‌ప్లాజా వద్ద టోల్ వసూలుపై ఉన్న శ్రద్ధ రోడ్డు మరమత్తులపై కనబర్చడం లేదు. టోల్ ప్లాజా వద్ద పక్క నుంచి ద్విచక్ర వాహనాలు వెళ్లడానికి ఏర్పాటు చేసిన దారిపై గుంతలు ఏర్పడి ప్రమాద కరంగా తయారైంది. టోల్ వసూలు చేస్తున్న అధికారులు కనీసం టోల్ ప్లాజా వద్ద కూడా రోడ్డుకు మరమ్మతులు చేయడం లేదని వాహ నచోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటు కుంగిన రహదారి వ ద్ద ప్రవ నాద సూచిక అమర్చ క పోవడంతో ఎదురెదురుగా వస్తున్న వాహనాలు ఢీకొని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

పట్టించుకోని అధికారులు...

జాతీయ రహదారిపై ప్రతిరోజు జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులతో పాటు నేషనల్ హైవే పెట్రోలింగ్ టీం కూడా తిరుగుతుంది. రహదారిపై నిర్మించిన వంతెనల వద్ద రహదారి కుంగిన విషయం, రహదారిపై ఏర్పడిన గుంతలు వారి దృష్టికి వస్తున్న ఏమాత్రం పట్టించుకోవడంలేదు. నెలరోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు అడుకోగుంత ఏర్పడి రోడ్డు ప్రమాద కరంగా తయారవుతున్నా సంబంధిత అధికారుల మాత్రం అంటీముట్టనట్లుగానే వ్యవహరిస్తున్నారు. రహదారిపై ఏర్పడిన గుంతలతోపాటు కల్వర్టుల వద్ద కుంగిన రహదారిని సదరుగుత్తేదారు మరమ్మతులు చేయకపోవడంతపై వాహన చోదకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గుంతలు ఏర్పడిన చోట మరమ్మతులు చేయాలి..



మహోల్‌కార్ అశోక్:బీఎస్‌పి జిల్లా అధ్యక్షుడు

జాతీయ రహదారి నిర్మాణంలో ఎన్‌హెచ్ఏఐ అధికారుల నిర్లక్ష్యంగా మూలంగా ఏడాదికే రోడ్డు అధ్వానంగా తయారైంది. ఒకపక్క కల్వర్టుల వద్ద రోడ్డు కుంగిపోవడం, పలుచోట్ల రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో వాహనచోదకులు భయాందోళనకు గురవుతున్నారు. టోల్ ప్లాజా సమీపంలోని వాహన జయమానులకు ఆధార్‌కార్డు ద్వారా ఉచిత పాస్ ఇవ్వాలని కేంద్రమంతి నితిన్ గడ్కరీ పార్లమెంటులో చెప్పినప్పటికీ టోల్ ప్లాజా ఏజెన్సీవారు తమకేమి పట్టనట్లు వ్యవహరించడం సరైందికాదు. రోడ్లను సకాలంలో మరమ్మతులు చేసి టోల్‌ప్లాజా సమీప ప్రాంతాల కారు గల జయమానులకు ఆధార్‌తో ఉచిత పాస్‌లు మంజూరు చేయాలి. లేనిపక్షంలో ఆందోళనలు చేపడతాం.

కేంద్రమంత్రి ఆదేశాలు బేఖాతరు..

రోడ్లు సరిగ్గా నిర్వహంచలేనప్పుడు టోల్ వసూలు చేయొద్దని, గుంతలతో కూడిన రోడ్లు, టోల్ ప్లాజాల వద్ద వాహనాల రద్దీ, ఏమాత్రం ఆమోద యోగ్యం కాదని ఇటీవల కేంద్ర రహదారులు, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఎన్‌హెచ్ఏఐ అధికారులను, టోల్‌ప్లాజా ఏజెన్సీలను హెచ్చరించారు. టోల్ ప్లాజా సమీపంలోని కారు యజమానులు తమ ఆధార్ కార్డును టోల్ ప్లాజా వద్ద తీసుకువెళ్లి ఏలాంటి రుసుము లేకుండా నెలసరి పాసులను తీసుకోవాలని ఇటీవల జరిగిన పార్లమెంటు సమావేశంలో మంత్రి గడ్కరీ స్పష్టంగా చెప్పారు. కానీ టోల్‌ప్లాజా ఏజెన్సీలు మాత్రం అవేమీ పాటించడం లేదని వాహన యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దులో కుంగిన వంతెన

మహిళలు 'భరోసా' సేవలు వినియోగించుకోవాలి: ఎస్పీ



టీవీని అందజేస్తున్న ఎస్పీ డీవీ శ్రీనివాస్

ఆసిఫాబాద్, ఆగస్టు 21: బాధిత బాలికలు, మహిళలు భరోసా సెంటర్ సేవలను వినియోగించుకోవాలని ఎస్పీడీవీ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో డబ్ల్యూఎస్ఐ తిరుమల ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. తిరుమల రామగుండం కమిషనరేట్ నుంచి జిల్లాకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భరోసా సెంటర్‌లో పోలీసుసేవలు, కౌన్సెలింగ్, వైద్య, న్యాయసేవలు అందిస్తామ న్నారు. బాధితులకు జిల్లా లీగల్‌సర్వీస్ అథారిటీ సహకారంతో నష్టపరిహారం అంది స్తామన్నారు. ఇప్పటివరకు భరోసా సెంటర్ ద్వారా జిల్లాలో 9కేసుల్లో న్యాయ సహాయం అందించినట్లు తెలిపారు. ఎవరైనా బాలికలు, మహిళలు లైంగిక నేరానికి గురైనట్లయితే 8712670 56కు ఫోన్‌చేసి వివరాలు తెలియజేస్తే సిబ్బంది బాధితుల ఇంటి వద్దకు వెళ్లి సత్వరన్యాయం చేసేందుకు కృషిచేస్తారని అన్నారు. అనంతరం ఉమెన్‌సేఫ్టీ వింగ్‌ద్వారా భరోసా సెంటర్‌కు మంజూ రైన టీవీ, మొబైల్‌ఫోన్‌ను ఎస్పీ భరోసా సెంటర్ సిబ్బందికి అందజేశారు.

మున్సిపల్ స్థలం కబ్జాపై విచారణకు ఆదేశం?



వివాదాస్పదంగా మారిన మున్సిపల్ స్థలం ఇదే

కాగజ్‌నగర్, ఆగస్టు 22: కాగజ్‌నగర్ పట్టణ నడిబొడ్డున ఉన్న మున్సిపల్ స్థల కబ్జాపై కలెక్టర్ విచారణకు ఆదేశించినట్లు సమాచారం. సర్వేనెంబరు 147/2 మున్సిపాల్టీకి కూత వేటు దూరంలో ఉంది. ఈ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయివేటు వ్యక్తులు పావులు కదిపారు. ఇందుకు అధికారులు కూడా తమ వంతు పాత్రపోషించి ఏకంగా ఇంటి నెంబరు 1-16-552/4/3/ఎ/1 కేటాయించారు. ఇళ్లు లేకున్నప్పటికీ కూడా ఇంటి నెంబరు కేటాయించటంపై వివిధ సంఘాల నాయకులు జిల్లాకలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కోట్ల రూపాయల స్థలాన్ని ప్రయివేటు వ్యక్తులకు అప్పజెప్పుతున్నట్టు ప్రచారం జరుగుతుండటంతో ఉన్నతాధికారులు ఈ విషయాన్ని సీరియస్‌తా తీసుకున్నారురు. 147/2 మున్సిపాల్టీ స్థలం అయినప్పటికీ ప్రయివేటు వ్యక్తి తమస్థలమని కోర్టుని ఆశ్రయించటంతో ఈ వివాదం కోర్టుపరిధిలో ఉంది. పలువురుఫిర్యాదు చేయటంతో కలెక్టర్ వెంకటేష్ దోత్రే సమగ్ర విచారణ జరపాలని ఆర్డీవో సురేష్‌కు బాధ్యతలు అప్పజెప్పినట్టు తెలిసింది. కాగా కేటాయించిన ఇంటినెంబరును అధికారులు తొలగించారు. ప్రభుత్వ స్థలం ప్రయివేటు పరం అవుతుండటంతో కాగజ్‌నగర్‌కు చెందిన కొంత మంది నాయకులు ఏకంగా హైదరాబాద్‌లోని డైరెక్టర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు ఫిర్యాదు చేశారు. కబ్జా విషయమై మున్సిపల్ కమిషనర్‌ను సంప్రదించగా 1-16-552/4/3/ఎ/1కు ఇంటి నెంబరు కోసం దరఖాస్తు చేసుకోగా తాము కేటాయించినట్టు తెలిపారు. ఆరోపణలు రావటంతో వెంటనే తొలగించినట్టు తెలిపారు.

సమగ్ర విచారణ జరిపితే..: విచారణ జరిపితే అసలు విషయం బయటపడే అవకాశాలున్నాయని పలువురు పేర్కొంటున్నారు. ఈ స్థలంలోనే 14మడిగెలు నిర్మించేందుకు 2009లో రూ.10లక్షల నిధులతో బేస్‌మెంటు కూడా నిర్మించారు. స్థలాన్ని ఆక్రమించిన ప్రయివేటు వ్యక్తి కోర్టును 2009లో ఆశ్రయించాడు. అప్పటినుంచి కేసు కోర్టులో పెండింగ్‌లో ఉంది.

మున్సిపల్ స్థలాల కబ్జా జరుగుతుంటే స్పందించరా?



మాట్లాడుతున్న గోలెం వెంకటేష్

కాగజ్‌నగర్ టౌన్, ఆగస్టు 22: కాగజ్‌నగర్ మున్సిపల్ స్థలాలు కబ్జా జరుగుతున్న కూడా అధికారులు ఏ మాత్రం పట్టించుకోవటం లేదని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కోఆర్డినేటర్ గోలెం వెంకటేష్ అన్నారు. బుధవారం స్థానికంగా ఆయన మాట్లాడారు. సర్వే నెంబరు 147/2లో ప్రయివేటు వ్యక్తులకు ఇంటి నెంబరు ఎలా కేటాయించారని ప్రశ్నించారు. ఆ ఇంటినెంబరుతోనే రిజిస్ట్రేషన్ జరిగిందన్నారు. అలాగే 143సర్వే నెంబరులో కూడా 999చదరపు గజాల భూమి కబ్జాకు గురైందన్నారు. అనాథల కోసం భవనం నిర్మించేందుకు మంజూరు కాగా, బేస్‌మెంటు ఉన్న ఆ స్థలాన్ని కూడా కబ్జా చేస్తున్నారని పేర్కొన్నారు. అలాగే సర్వే నెంబరు 267లో ఉన్న నాల్గొవ తరగతి ఉద్యోగులకు కేటాయించిన ప్లాట్లు కబ్జాకు గురవుతున్నాయని పేర్కొన్నారు. వీటిపై కూడా విచారణ జరపాలని డిమాండు చేశారు.

కాగజ్‌నగర్ ఎస్సైగా దీకొండ రమేష్

కాగజ్‌నగర్, ఆగస్టు 22: కాగజ్‌నగర్ పట్టణ ఎస్సైగా దీకొండ రమేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సిర్పూరు(టి)లో పనిచేసిన దీకొండ రమేష్ బదిలీపై కాగజ్‌నగర్‌కు వచ్చారు.

ఓటరు జాబితా సర్వేకు పార్టీలు సహకరించాలి: కలెక్టర్



బెజ్జూరు ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్



చింతలమానేపల్లిలో పర్యటిస్తున్న కలెక్టర్

ఆసిఫాబాద్, ఆగస్టు 21: జిల్లాలో సెప్టెంబరు15వరకు కొనసాగనున్న బీఎల్‌వోల ఇంటింటి ఓటరు జాబితాసర్వేకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో గల కాన్ఫరెన్స్ హాల్‌లో ఆర్డీవో లోకేశ్వర్‌రావుతో కలిసి అన్నిరాజకీయ పార్టీల ప్రతి నిధులతో ఇంటింటి ఓటరు జాబితా సర్వేపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చేనెల15 వరకు బూత్‌లెవల్ అధికారులు ఓటరు జాబితా సర్వేకోసం ఇంటింటికి వెళ్తారని అన్నారు. మరణించిన వారి, ఊరు వదిలివెళ్లి పోయిన ఓటర్లను గుర్తించాల్సిన బాధ్యత రాజకీయపార్టీల ప్రతినిధులపై ఉందన్నారు. అటువంటి వారిని గుర్తించి వారికి మొదట నోటీసులు జారీచేసి ఓటరుజాబితా నుంచి తీసివేస్తామని తెలిపారు. ఓటరు జాబితా తయారీకోసం పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. పలు ప్రశ్నలు రాజకీయ పార్టీ ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటా మని తెలిపారు. అలాగే పార్లమెంట్ ఎన్నికలకు ఉపయోగిం చిన వీవీప్యాట్, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్లు ప్రస్తుతం వ్యవసాయగోడౌన్‌లో ఉన్నాయని పార్టీ ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల గోడౌన్‌కు తరలిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి..

బెజ్జూరు: పేదప్రజలకు మెరుగైనవైద్యం అందించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం మండలంలోని బారెగూడెం, పోతెపల్లి, బెజ్జూరు గ్రామాల్లో ఆయన పర్యటించారు. బెజ్జూరు మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌ను పరిశీలించారు. పేదప్రజలకు మెరుగైనవైద్యం అందించే విధంగా చూడాలని జిల్లా వైద్యాధికారి తుకారాంను ఆదేశించారు. జిల్లాలో వైద్యుల కొరత ఉందని త్వరలో ఖాళీలను భర్తీచేస్తామని తెలిపారు. బెజ్జూరు కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌లో వ్యాధుల నివారణకు ఏం చర్యలు తీసుకుంటున్నారని సిబ్బందిని అడిగి తెలుసున్నారు. రోగులను వైద్యం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. మలేరియా, డెంగ్యూ కేసులున్నాయని, ఒళ్లు నొప్పులతో పేషెంట్లు బాధపడుతున్నట్లు రికార్డులో చూసి రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సిబ్బందికి సూచించారు. గ్రామాల్లో రోడ్లపై గుంతలను పూడ్చి వేయించాలని బెజ్జూరు ప్రత్యేకాధికారిని ఆదేశించారు. సహకార బ్యాంకుపై ప్రత్యేక దృష్టిసారించాలని ఈ సందర్భంగా గ్రామస్థులు కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో తుకారాంభట్, సీఈవో లక్ష్మీనారాయణ, మండల ప్రత్యేకాధికారి వెంకటేష్, ఎంపీడీవో గౌరిశంకర్, డాక్టర్ అవినాష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇబ్బందులు లేకుండా చూడాలి..

చింతలమానేపల్లి: ప్రభుత్వ అధికారులు ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ వెంకటేష్‌దోత్రే అన్నారు. బుధవారం మండలంలోని డబ్బా-బారెగూడ గ్రామాల్లో రోడ్లు, అమ్మఆదర్శ పాఠశాలను పర్యవేక్షించారు. డబ్బా గ్రామంలో బారెగూడ గ్రామానికి రోడ్డు పూర్తిగా బురద మయంగా ఉందని గ్రామస్థులు కలెక్టర్‌కు చెప్పగా ఆయన వెంటనే రోడ్డు మరమ్మతుల కోసం ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. అక్కడి నుంచి ప్రైమరీస్కూల్ దగ్గర చేపట్టిన అమ్మ ఆదర్శపాఠశాల పనులను పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయనవెంట తహసీల్దార్ మునావర్ షరీఫ్, డీటీ మన్సూర్ అలీ, ఎంపీడీఓ ప్రసాద్, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ అధికారులున్నారు.

నిరసన..:

మండలం డబ్బా గ్రామంలో పర్యటిం చిన కలెక్టర్ తిరిగి బెజ్జూరుకు వెళ్తున్న క్రమంలో మాలమహానాడు నాయకులు కలెక్టర్ వాహనం రాగానే రోడ్డుపై బైఠాయించారు. ఎస్సీ వర్గీకరణను ఆపాలంటూ డిమాండ్ చేశారు. కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధిగా జిల్లా వాసి



సుచిత్

ఆసిఫాబాద్‌రూరల్, ఆగస్టు 21: బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధిగా జిల్లాకు చెందిన ఎలగతి సుచిత్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్ ప్రకటించారు. రాష్ట్ర అధికార ప్రతినిధిగా వాంకిడి మండల కేంద్రానికి చెందిన ఎలగతి సుచిత్‌ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిష్టానం తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని అన్నారు.

రేపు,ఎల్లుండి జాతీయ అంతరిక్ష దినోత్సవం

ఆసిఫాబాద్‌రూరల్, ఆగస్టు 21: జిల్లాలోని అన్ని పాఠశాలల్లో 22,23తేదీల్లో జాతీయ అంతరిక్ష దినోత్సవం నిర్వహించాలని డీఈవో అశోక్ పేర్కొన్నారు. చంద్రయాన్-3 మిషన్ విజయవంతాన్ని పురస్కరించుకుని ప్రధాని మోదీ సూచనమేరకు ఆగస్టు23నజాతీయ అంతరిక్షదినోత్సవం నిర్వహిస్తున్నామన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఆసిఫాబాద్, ఆగస్టు 21: కేంద్రప్రభుత్వ ఆధీనంలోని దీన్‌దయాల్ దివ్యాంగుల పునరావాసం పథకం, వృద్ధుల సంక్షేమం నుంచి స్వచ్ఛంద సంస్థలకు సహాయం మంజూరునకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖాధికారి భాస్కర్ తెలిపారు. వృద్ధాశ్రమాలకు మరింత మెరుగైనసేవలు అందించడానికి నిధులు కావాలనుకునే వారు సంబంధిత ధ్రువపత్రాలతో సెప్టెంబరు 16లోగా జిల్లా సంక్షేమశాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

లారీ నుంచి కర్ర పడి ఒకరికి గాయాలు

కాగజ్‌నగర్ టౌన్, ఆగస్టు 22: కాగజ్‌నగర్ మండలం వంజీరిచెక్‌పోస్టు సమీపంలో బుధవారం ఎస్పీఎంకు వస్తున్న లారీలోంచి ప్రమాదవశాత్తు కర్రలు బైక్ నడిపిస్తున్న మసూద్‌పై పడ్డాయి. దీంతో అతనికి తలపై గాయమైంది. వెంటనే అక్కడున్న వారు అతన్ని చికిత్స నిమిత్తం కాగజ్‌నగర్ ఆసుపత్రికి తరలించారు.

కాగజ్‌నగర్ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్‌గా శ్రీదేవి

కాగజ్‌నగర్, ఆగస్టు 22: కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా శ్రీదేవి బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఇన్‌చార్జీ ప్రిన్సిపాల్‌గా లక్ష్మీనరసింహం కొనసాగారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.



నూతన ఉద్యోగులపైనే సింగరేణి భవిష్యత్తు



మాట్లాడుతున్న ఇన్‌చార్జి జీఎం శ్రీనివాస్

శ్రీరాంపూర్, ఆగస్టు 21: సింగరేణి భవిష్యత్తు నూతనఉద్యోగులపైనే ఆధారపడి ఉందని ఇన్‌చార్జి జీఎం శ్రీనివాస్ అన్నారు. కారుణ్యనియామకాల్లో భాగంగా ఏడుగురికి బుధవారం ఆయన జీఎం కార్యాలయంలో నియామకపత్రాలు అందజేశారు.

జీరో ప్రమాదాల దిశగా పయనించాలి..

సింగరేణి సంస్థ జీరో ప్రమాదాల దిశగా పయనించేందుకు ఉద్యోగులు కృషి చేయాలనిఇన్‌చార్జి జీఎం శ్రీనివాస్ అన్నారు. వివిధ గనుల రక్షణ కమిటీ సభ్యులకు శ్రీరాంపూర్ వీటీసీలో బుధవారం ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించగా, ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆరు రోజుల శిక్షణలో పాల్గొని రక్షణ పద్ధతులు తెలుసుకోవాలన్నారు. నూతనంగా ఉద్యోగంలో చేరుతున్న యువతీ, యువకులకు రక్షణ ప్రాముఖ్యతను వివరించాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం ఎన్. సత్యనారాయణ, ఏఐటీయూసీ బ్రాంచ్‌కార్యదర్శి ఎస్‌కె బాజీ సైదా, ఏరియా రక్షణాధికారి శ్రీధర్‌రావు, వీటీసీ మేనేజర్ వెంకటరామారావు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఎఫ్ చెక్కు అందజేత

శ్రీరాంపూర్, ఆగస్టు 21: సాంఘిక సంక్షేమనిధి(ఎస్ఎస్ఎఫ్) చెక్కును ఎస్ఆర్పీ3,3ఏ గనిమేనేజర్ వెంకట్‌రావు బుధవారం గనిఆవరణలో అందజేశారు. గనిలో బదిలీవర్కర్ కార్మికుడైన కాదాసి దుర్గా ప్రసాద్ అనారోగ్యంతో మరణించగా, సాంఘికసంక్షేమనిధి కింద ఉద్యోగులనుంచి సేకరించిన 62,250 రూపాయలను మృతుడి కుటుంబానికి చెక్కు రూపంలో అందించారు. అలాగే కంపెనీ ద్వారా రావాల్సిన బెనిఫిట్స్ అందేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గనిసంక్షేమాధికారి ఎస్ఎండీ గౌస్‌పాషా, రక్షణాధికారి జి శ్రీధర్, పిట్‌కార్యదర్శి మురళీ చౌదరి పాల్గొన్నారు.

సింగరేణి భవిష్యత్తు యువకార్మికులపైనే ఉంది

మందమర్రిటౌన్, ఆగస్టు 21: సింగరేణి భవిష్యత్తు యువ కార్మికులపైనే ఆధారపడి ఉందని మందమర్రి జీఎం మనోహర్ తెలిపారు. బుధవారం జీఎం కార్యాలయంలో మెడికల్ ఇన్వాడిలేషన్ కింద నూతనంగా ఉద్యోగాల్లో చేరిన వారికి కారుణ్య నియామకపత్రాలు అందజేశారు. జీఎం మాట్లాడుతూ విద్యార్హతలు ఉంటే డైరెక్టర్ స్థాయికి ఎదగవచ్చన్నారు. 14మందికి కారుణ్య నియామకపత్రాలు అందించారు. కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం రాజేశ్వర్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

'నాణ్యమైన వస్తువులు సరఫరా చేయాలి'

శ్రీరాంపూర్, ఆగస్టు 21: కార్మికులకు నాణ్యమైన వస్తువులు సరఫరా చేయాలని ఎఐటీయూసీ ఉపప్రధానకార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, ముష్కె సమ్మయ్య, బ్రాంచ్‌కార్యదర్శి ఎస్‌కె బాజీసైదా అన్నారు. ఆర్కే5 గనిని బుధవారం వారు సందర్శించి కార్మికుల సమస్యలు తెలుసుకున్నారు. యాజమాన్యం కార్మికులకు నాసిరకమైన బూట్లు, టోపీలు, డ్రిల్‌బిట్లు సరఫరా చేస్తోందని ఆరోపించారు. మౌలిక వసతులు కల్పించాలని, వెంటిలేషన్ సమస్యకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, పిట్ సహాయకార్యదర్శి సత్తిరెడ్డి, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్‌ఖాన్, సురేష్, మల్లేష్, జీపీ రావు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

'కార్మికులపై కక్ష సాధిస్తున్న ఏఐటీయూసీ'

శ్రీరాంపూర్, ఆగస్టు 21: ఏఐటీయూసీ నాయకులు కార్మికులపై కక్ష సాధిస్తున్నారని హెచ్ఎంఎస్ ఏరియాఉపాధ్యక్షుడు తిప్పారపు సారయ్య ఆరోపించారు. జీఎం కార్యాలయం వద్ద బుధవారం నిర్వహించిన ఆందోళనకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గుర్తింపు సంఘం నాయకుల చర్యలవల్ల కార్మికులు తీవ్ర మానసికవేధనకు గురవుతున్నారన్నారు. అకారణంగా షిఫ్టులు, డిపార్ట్‌మెంట్లు మారుస్తూ గనులపై గందరగోళం సృష్టిస్తున్నారన్నారు. గుర్తింపుపత్రం లేకుండానే మస్టర్లు పొంది పని చేయకుండానే ఆఫీసుల్లో కూర్చొని ఎవరు ఎక్కడ యాక్టింగ్‌చేస్తున్నారో వాకబుచేస్తూ తోటికార్మికుల పొట్టకొడుతున్నారన్నారు. గనులపైకి వచ్చే ఏఐటీయూసీ నాయకులను కార్మికులు నిలదీయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ ఏరియా కార్యదర్శి వి అనిల్‌రెడ్డి, ఎం కొమురయ్య, కె సురేష్, కె శ్రీనివాస్ పాల్గొన్నారు.

'కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి'

శ్రీరాంపూర్, ఆగస్టు 21: కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు జె శంకర్‌రావు అన్నారు. ఎస్ఆర్పీ3,3ఏగనిని బుధవారం ఆయన సందర్శించి కార్మికుల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం గనికి నూతన మేనేజర్‌గా వచ్చిన వెంకట్ రావును ఘనంగా సన్మానించారు. కార్మికుల పక్షాన నిలవాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ ఉపప్రధాన కార్యదర్శి గరిగె స్వామి, కేంద్రనాయకుడు తిరుపతి రాజు, బ్రాంచ్‌నాయకులు మహేందర్ రెడ్డి, పాల్గొన్నారు.

షేక్ మీరా మరణం తీరని లోటు

శ్రీరాంపూర్, ఆగస్టు 21: సింగరేణి విశ్రాంత ఉద్యోగులు సంక్షేమ సంఘం నాయకుడు షేక్ మీరా మరణం తీరని లోటు అని సంఘం ప్రధానకార్యదర్శి బూపెల్లి బానయ్య, ఉప ప్రధానకార్యదర్శి అళవందార్ వేణుమాధవ్ పేర్కొన్నారు. షేక్ మీరా సంస్మరణ సభను హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సింగరేణిలో డ్రైవర్లకు 24గంటల పనివిధానం ఉండేదని, దానిని 8 గంటలకు మార్చేందుకు షేక్‌మీరా ఎంతో కృషి చేశారన్నారు. రిటైర్‌మెంట్ అనంతరం ఆయన రిటైర్డ్ కార్మికులకు పెన్షన్, వైద్యం, ఇతర సదుపాయాల కోసం కృషి చేస్తున్నారన్నారు. ఆయన అకస్మాత్తుగా బ్రెయిన్ క్యాన్సర్‌తో చనిపోవడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో బంగారి రాజయ్య, గీస కనకయ్య, ఎస్. లక్ష్మీనారాయణ, ఎం రాజనర్సు, రఫీక్, తదితరులు పాల్గొన్నారు.

భావితరాల కోసం మొక్కలు నాటండి

శ్రీరాంపూర్, ఆగస్టు 21: భావితరాల కోసం మొక్కలు నాటాలని ఇన్‌చార్జి జనరల్ మేనేజర్ టి శ్రీనివాస్ అన్నారు. 75వ వన మహోత్సవంలో భాగంగా శ్రీరాంపూర్ ఓసీపీ ఆవరణలో బుధవారం 6 వేల మొక్కలు నాటారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, మొత్తం శ్రీరాంపూర్ ఏరియాలో పది వేల మొక్కలు నాటినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె బాజీసైదా, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు కె వెంకటేశ్వర్ రెడ్డి తదితరులున్నారు.

'భావితరాలకు స్వచ్ఛ ప్రకృతి అందించాలి'

రెబ్బెన , ఆగస్టు 22: భావితరాలకు స్వచ్ఛప్రకృతిని అందించాలంటే ప్రతివ్యక్తి బాధ్యతగా మొక్కలను నాటి సంరక్షించాలని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఖైరిగూడ ఉపరితలం వద్ద ఏర్పాటు చేసిన వనమహోత్సవంలో ఆయన మొక్కనునాటి నీరు పోశారు. కార్యక్రమంలో ఎఐటీయూసీ ఏరియా కార్యదర్శి తిరుపతి, ఎస్‌వోటు జీఎం రాజమల్లు, పీవో మచ్చగిరి సురేందర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన జీఎం

మందమర్రిటౌన్, ఆగస్టు 21: మందమర్రిజీఎం దేవేందర్ చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామిని బుధవారం మర్యాదపూర్వకంగాకలిసి సన్మానించారు. సింగరేణి చేపడుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యేకు వివరించారు.

72మిలియన్ టన్నుల లక్ష్యం


మందమర్రిటౌన్, ఆగస్టు 21:సింగరేణిలో 2025-26ఆర్థిక సంవత్సరానికి 72మిలియన్ టన్నుల ఉత్పత్తిలక్ష్యం నిర్ణయించామని మందమర్రి జీఎం దేవేందర్‌తెలిపారు. బుధవారం ఆయన అధికారులతో మాట్లాడుతూ నిర్ధేశించిన లక్ష్యాలను అధిగమించాల్సిన బాధ్యతఅధికారులు, కార్మికులపై ఉందన్నారు. సమావేశంలో అధికారులు రవికుమార్, రాజేశ్వర్‌రెడ్డి, హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

ఉద్యోగుల రక్షణకు పటిష్ట చర్యలు

రెబ్బెన, ఆగస్టు 22: ఉద్యోగుల రక్షణకు సింగరేణి పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్టు ఖైరిగూడ ఓసీపీ కార్పోరేట్ సేఫ్టీ జీఎం శ్రీనివాస్, బెల్లంపల్లి ఏరియా జీఎం ఎం శ్రీనివాస్ తెలిపారు. బుధవారం వారు గనులను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. గనుల్లో ఉద్యోగుల రక్షణ కోసం చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో రామగుండం రీజియన్ సేఫ్టీ జీఎం గుప్తా, పలువురు అధికారులు పాల్గొన్నారు.

'మహిళా ఉద్యోగులను వేధించడం సిగ్గుచేటు'

మందమర్రిటౌన్, ఆగస్టు 21: మహిళా ఉద్యోగులను వేధించడం సిగ్గుచేటని హెచ్ఎంఎస్ మందమర్రి ఏరియా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, కేంద్రకమిటీ నాయకుడు పార్వతి రాజిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం హెచ్ఎంఎస్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ గోదావరిఖనిలో దళిత మహిళా కార్మికురాలిపై దాడిచేసిన మడ్డి ఎల్లయ్యను తక్షణమే యూనియన్ నుంచి బహిష్కరించాలని పేర్కొన్నారు. మహిళ అని చూడకుండా వేధించిన అతనిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసునమోదు చేయాలన్నారు. యాజమాన్యం ఎల్లయ్యపై చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు కేసు నమోదు చేయాలని, యాజమాన్యం దీనిపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు సుదర్శన్, శ్రీనివాస్ రెడ్డి, ముకేష్, తామస్ తదితరులు పాల్గొన్నారు.

మెగాస్టార్ జన్మదిన సందర్భంగా
Biggest Block Buster "ఇంద్ర"
నేడే బ్రహ్మాండమైన విడుదల


సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 8.00,11.00,2.15,6.00,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 7.30,6.00,9.45
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 7.30am
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 8.00am
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
శాంతి 70 - నారాయణగూడ 7.30am
తారకరామ 70 - కాచిగూడ 7.45am
GLOBAL CINEMAS RELEASE

సినిమా వార్తల కోసం
www.andhrajyothy.comను క్లిక్ చేయండి
MEGASTAR CHIRANJEEVI'S ICONIC FILM "SHANKARDADA" RE-RELEASING IN THEATRES
10% of Every Ticket will be Donated to the CHIRANJEEVI BLOOD BANK
నేడే బ్రహ్మాండమైన విడుదల
Sri P.Jaya Babu & B.Kishor Kumar Proudly Presents


విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 8.00am
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 7.45am
వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి 70 - కీసర 11.00,2.00,6.00
KJR PICTURES THROUGH PARAMJYOTHI FILMS RELEASE 7893206524 & 9848028739

రేపే బ్రహ్మాండమైన విడుదల

RR MOVIES & RENUKA YELLAMMA FILMS THRO PRK FILMS 9154578901

రేపే బ్రహ్మాండమైన విడుదల

వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
SARTHAK MOVIES

రేపే బ్రహ్మాండమైన విడుదల


SRI SAI VISUAL HOUSE 9849153511 / 7013388396

రేపు సామాజిక తనిఖీ ప్రజావేదిక

వేమనపల్లి, ఆగస్టు 21: వేమనపల్లి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించడం జరుగుతుందని ఏపీవో సత్య ప్రసాద్ బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24లో రూ. 2.50 కోట్లతో చేపట్టిన పనులకు సంబంధించి ఇటీవల తనిఖీలు చేపట్టారని తెలిపారు. కూలీలు, ఉపాధి సిబ్బంది, గ్రామస్థులు హాజరు కావాలని కోరారు.

పార్టీ నిబంధనలు పాటించాలి

కాసిపేట, ఆగస్టు 21: కాంగ్రెస్ పార్టీలో క్రమ శిక్షణ తప్పనిసరని, పార్టీ నియమ నిబంధనలు పాటించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ అన్నారు. కొండాపూర్ యాప వద్ద బుధవారం కార్యకర్తలతో సమా వేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన జనార్దన్‌రెడ్డిని మళ్లీ కాంగ్రెస్‌లోకి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. సమావేశంలో మాజీ జడ్పీటీసీ రౌతు సత్తయ్య, నాయకులు మైదం రమేశ్, గోపాల్, స్వామి, రాజమౌళి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కవ్వాలలో పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలు

జన్నారం, ఆగస్టు 21: మండలంలోని కవ్వాల గ్రామంలో బుధవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలకు తహసీల్దార్ రాజమనోహర్‌రెడ్డి , ఎస్‌ఐ రాజవర్ధన్‌లు హాజరై పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

నవ్వుల పండుగ... నేడే చూడండి
FUN FESTIVAL IN THEATERS


దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.30,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
GEETHA FILM DISTRIBUTERS



డ్రాపౌట్ విద్యార్థులను పాఠశాలలో చేర్పించిన ఎస్‌ఐ

కోటపల్లి, ఆగస్టు 21: మండలంలోని దేవులవాడ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న రంజిత్, రాజ్‌కుమార్ అనే విద్యార్థులు కొంత కాలంగా పాఠశాలకు దూరమయ్యారు. విధి నిర్వహణలో భాగంగా ఎస్‌ఐ రాజేందర్ ఆ గ్రామాన్ని సందర్శించినప్పుడు ఈ విషయం తెలుసు కున్నా రు. దీంతో రంజిత్, రాజ్‌కుమార్‌ల ఇళ్లకు వెళ్లిన ఎస్‌ఐ విద్య ప్రాము ఖ్యతను ఇద్దరికి చెప్పడంతో పాటు సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. ఎస్‌ఐ వారిని సైకిల్‌పై ఎక్కించుకుని పాఠశాల వరకు తీసుకువచ్చారు. అనంతరం వారిని పాఠశాలల్లో చేర్పించారు.


సైకిల్‌పై విద్యార్థిని పాఠశాలకు తీసుకువస్తున్న ఎస్‌ఐ రాజేందర్

'వసూలు చేసిన డబ్బులు చెల్లించాలి'

ఏసీసీ, ఆగస్టు 21: కాంట్రాక్టు కార్మికుల వద్ద నుంచి రూ. 50 వేల వంతున డబ్బులు వసూలు చేసిన సుదమల్ల హరికృష్ణ తిరిగి ఇవ్వాలని తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్టు కార్మిక సంఘం, అంబేద్కర్ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంచిర్యాల పట్టణంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో సంఘం అధ్యక్షుడు , కౌన్సిలర్ రామగిరి బానేష్ మాట్లాడారు. చనిపోయిన కార్మికుల స్థానంలో వారి పిల్లల పేర్లు , అనారోగ్యంతో పనిచేయలేని వారి స్థానంలో వారి వారసుల పేర్లు మున్సిపల్ రికార్డుల్లో ఎక్కించి కాంట్రాక్టు ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి డబ్బులు తీసుకున్నారని చెప్పారు. కార్మికులను మోసం చేసినందుకు హరికృష్ణ వారికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సుదమల్ల అశోక్ తేజ మాట్లాడుతూ కార్మికులను మోసం చేసినందునే హరికృష్ణ జైలుకు వెళ్లాడన్నారు. హరికృష్ణ బాధితులు సంప్రదిస్తే వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

రేపు స్పాట్ అడ్మిషన్‌లకు కౌన్సెలింగ్

జైపూర్, ఆగస్టు 21: జిల్లాలోని ఎనిమిది గురుకుల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి శుక్రవారం స్పాట్ అడ్మిషన్‌ల కౌన్సెలింగ్ నిర్వహించనున్నామని సమన్వయ అధికారి కోలా నాగేశ్వర్‌రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలురకు కౌన్సెలింగ్‌ను బెల్లంపల్లి సీవోఈ బాలుర కళాశాలలో, బాలికలకు బెల్లంపల్లిలలోని బాలికల గురుకుల పాఠశాలలో ఉదయం 9 గంటల నుంచి నిర్వహించనున్నామని తెలిపారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

కోటపల్లి, ఆగస్టు 21: మత్తు పదార్థాల నివారణపై బుధవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు యాంటీ డ్రగ్స్‌పై ఉపన్యాస, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు చేపట్టారు. ఈ పోటీలను స్థానిక ఎస్‌ఐ రాజేందర్ పరిశీలించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

స్థలం కేటాయించాలని వినతి

బెల్లంపల్లి(తాండూర్), ఆగస్టు 21: కిష్టంపేట పంచాయతీలోని సర్వే నెంబరు 23లోని ప్రభుత్వభూమిలో ఆదివాసీ భవనం, కుమరంభీం విగ్రహా ల ఏర్పాటు కోసం స్థలం కేటాయించాలని కోరుతూ బుధవారం ఆదివాసీ నాయకులు తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు రవీందర్, సమ్మయ్య, రవీందర్‌రెడ్డి, మణికుమార్, సంతోష్, మాణిక్‌రావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాల కూల్చివేత

బెల్లంపల్లి, ఆగస్టు 21 : మండలంలోని ఇందిరమ్మ కాలనీలో బుధవారం తహసీల్దార్ ప్రసాద్ , సీఐ అఫ్జలొద్దీన్‌ల ఆధ్వర్యంలో అక్రమ కట్టడాలను కూల్చివేశారు. ప్రభుత్వ స్థలంలో కొందరు అక్రమార్కులు నిర్మించిన షెడ్లను ట్రాక్టర్ సహాయంతో నేలమట్టం చేశారు.ప్రభుత్వ భూములను ఎవరైనా కబ్జాచేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల


GANESH BHARI 9296509333

DOUBLE ISMART DOUBLE ENTERTAINMENT
BLOCKBUSTER నేడే చూడండి


సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
7.20,11.00,2.30,6.00,9.30
శాంతి 70 - నారాయణగూడ 11.00,6.00

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

● మందమర్రి సీఐ శశిధర్‌రెడ్డి



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న పోలీసులు

మందమర్రిటౌన్, ఆగస్టు 21: యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు, గంజాయికి దూరంగా ఉండాలని మందమర్రి సీఐ శశిధర్‌రెడ్డి అన్నారు. స్థానిక కార్మెల్ పాఠశాల లోని విద్యార్థులకు మత్తు పదార్థాల నివారణ, వాటి పరిణామాలపై బుధవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ ఇటీవల కాలంలో యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాలు సేవిస్తున్నారని, ఇది సరైంది కాదన్నారు. మత్తులో నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు. వ్యసనాలకు బానిసైతే జీవితం అంధకారం అవుతుందని చెప్పారు. విద్యార్థులు, యువకులు క్రమ శిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. అనంతరం మాదక ద్రవ్యాలు సేవించకూడదని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ రాజశేఖర్, అదనపు ఎస్‌ఐ శ్రీనివాస్, పాఠశాల కరెస్పాండెంట్ జేవీఆర్‌రెక్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి: విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని రూరల్ సీఐ అఫ్జలోద్దీన్ అన్నారు. పట్టణంలోని సెయింట్‌మేరీ , కృష్ణవేణి ఉన్నత పాఠశాలల్లో బుధవారం మత్తు పదార్థాలు, గంజాయి నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎస్‌ఐ మహేందర్, పోలీసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేమనపల్లి: విద్యార్థులు,యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని నీల్వాయి ఎస్‌ఐ శ్యామ్‌పటేల్ అన్నారు. వేమనపల్లి జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో బుధవారం మత్తు పదార్థాల నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీసులు పాల్గొన్నారు.

జన్నారం: కవ్వాల హస్టల్‌తండాలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో గంజాయి , మత్తు పదార్థాల నివారణపై బుధవారం జన్నారం ఎస్‌ఐ రాజవర్ధన్ అవ గాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్: మత్తు పదార్థాల నిర్మూలన మనందరి బాధ్యత అని శ్రీరాంపూర్ ఎస్‌ఐ సంతోష్ అన్నారు. శ్రీరాంపూర్ ఐటీఐలో బుధవారం గంజాయి, డ్రగ్స్ నివారణపై నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు.

కాసిపేట: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కాసిపేట ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్ అన్నారు. కాసిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు బుధవారం మత్తు పదార్థాల నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శంకర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

భీమారం: భీమారంలోని ప్రభుత్వ పాఠశాలలో బుధవారం మత్తు పదార్థాల నివారణపై ఎస్‌ఐ రాములు విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ భూమన్న, హెడ్ కానిస్టేబుల్ పున్నం, ప్రధానోపాధ్యాయుడు విక్రమ్ పాల్గొన్నారు.

విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలి

కాసిపేట, ఆగస్టు 21: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని మంచిర్యాల డీఈవో యాదయ్య అన్నారు. మండలంలోని కాసిపేట, ముత్యంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలను బుధవారంఆయన తనిఖీ చేశారు. పాఠశాలలో మొత్తం 53 మందికి గానూ 35 మంది విద్యార్థులే హాజరు కావడంతో ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల హాజరు శాతం పెంచాలన్నారు. అనంతరం విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాన్ని పరిశీలించారు. పదో తరగతిలో వంద శాతం ఫలితాలు వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, నిర్లక్ష్యం చేస్తే చర్యలుంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో ప్రభాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యభిచార స్థావరంపై దాడి

- ఏడుగురి అరెస్టు
-వివరాలు వెల్లడించిన ఏసీపీ ప్రకాష్



మాట్లాడుతున్న ఏసీపీ ప్రకాష్

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 21: జిల్లా కేంద్రంలో జన్మభూమినగర్ ఎల్ఐసీ కాలనీలో ఓ ఇంట్లో వ్యభిచారం చేయిస్తున్నారన్న సమాచారం మేరకు పట్టణ పోలీసులు దాడి చేశారు. వ్యభిచార గృహాన్ని నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులతో పాటు ఐదుగురు విటులను అరెస్టు చేశారు. ఏసీపీ ఆర్ ప్రకాష్ తన కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హమాలీవాడకు చెందిన శ్రీరామోజు కరుణాకర్ అనే వ్యక్తి రెండు నెలల క్రితం ఒక ఇంటిని అద్దెకు తీసుకున్నాడని చెప్పారు. రెండు నెలలుగా వ్యభిచార గృహాన్ని నడిపిస్తున్నారన్నారు. దీని నిర్వాహణ కోసం శాతని శంకర్ అనే వ్యక్తిని మేనేజర్‌గా నియమించుకున్నాడని తెలిపారు. శంకర్ గతంలో పట్టణంలోని ఓ లాడ్జిలో పనిచేశాడని, సోషల్ మీడియాలో అమ్మాయిల ఫొటోలను, వారి నంబర్లను తెలుసుకొని వారిని ఇక్కడికి పిలిపించి వ్యభిచారం కొనసాగిస్తున్నారని అన్నారు. విటుడి వద్ద రూ.2వేలు తీసుకొని సగం మహిళలకు ఇచ్చి సగం నిర్వాహకులు తీసుకుంటున్నారని చెప్పారు. అందులో భాగంగానే వారం క్రితం కరీంనగర్‌కు చెందిన ఓ మహిళ ఫొటోను సోషల్ మీడియా ద్వారా సంపాదించి శంకర్ ఆమెకు ఫోన్ చేశారు. ఆమెకు షార్ట్ ఫిలిమ్స్‌లో అవకాశం కల్పిస్తామని, డబ్బులు కూడా పెద్ద మొత్తంలో ఇప్పిస్తామని మంచిర్యాలకు రావాల్సిందిగా చెప్పాడని అన్నారు.. శంకర్ మాట నమ్మి ఆ మహిళ మంగళవారం రాత్రి మంచిర్యాలకు వచ్చి ఆ ఇంటికి వెళ్లిందని ఏసీపీ తెలిపారు. శంకర్ ఆమె ఫొటోను తనకు తెలిసిన మంచిర్యాల, బెల్లంపల్లి, సీసీసీ నస్పూర్, రామకృష్ణాపూర్, మందమర్రి, శ్రీరాంపూర్ ప్రాంతాల వారికి పంపించాడన్నారు. సమాచారం తెలుసుకున్న బెల్లంపల్లికి చెందిన కొప్పర్తి నవీన్, దేవ పోశమల్లు, రామకృష్ణాపూర్‌కు చెందిన గండి రమేశ్ హమాలీవాడకు చెందిన కొలిపాక రాజశేఖర్, సీసీసీ నస్పూర్‌కు చెందిన గొల్లపల్లి శేఖర్‌లు రాత్రి 10 గంటల సమయంలో గెస్ట్‌హౌస్‌కు చేరుకున్నారని అన్నారు. వారు ఒక్కొక్కరు రూ.2వేల చొప్పున శంకర్‌కు ఇచ్చారని తెలిపారు. శంకర్ వారిని ఆ మహిళకు చూపించి వీరే షార్ట్‌ఫిలిం మేకర్స్ అని పరిచయం చేయించాడని ఏసీపీ చెప్పారు. వీరికి అనుకూలంగా ఉంటేనే షార్ట్‌ఫిలింలో అవకాశాలు కల్పిస్తారని శంకర్ చెప్పాడని అన్నారు. అందుకుగాను డబ్బులను కూడా ఇస్తారని ఆమెకు చెప్పగా దీంతో ఆమె అందుకు ఒప్పుకుందన్నారు. సమాచారం తెలిసిన వెంటనే పట్టణ సీఐ బన్సీలాల్ సిబ్బందితో అక్కడికి వెళ్లి వారందరిని అదుపులోకి తీసుకున్నారని ఏసీపీ తెలిపారు. వీరి మొబైల్ ఫోన్లలో ప్రముఖుల నంబర్లు కూడా ఉన్నాయని ఏసీపీ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. సమావేశంలో పట్టణ ఎస్సై సురేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి స్పోర్ట్స్, గేమ్స్ కేలండర్

శ్రీరాంపూర్, ఆగస్టు 21: సింగరేణి స్పోర్ట్స్, గేమ్స్ కేలండర్‌ను స్పోర్ట్స్ మేనేజర్ బుధవారం ప్రకటించారు. షటిల్ బ్యాడ్మింటన్ అండ్ టేబుల్ టెన్నిస్ పోటీలు ఆర్‌జీ-2 ఏరియాలో సెప్టెంబర్ 17, 18 తేదీల్లో, వాలీబాల్ పోటీలు శ్రీరాంపూర్ ఏరియాలో సెప్టెంబరు 19, 20 తేదీల్లో, బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్(పురుషులు), పవర్ లిఫ్టింగ్(పురుషులు, మహిళలు) పోటీలు కార్పొరేట్‌లో సెప్టెంబరు 24, 25 తేదీల్లో నిర్వహించనున్నారు. లాన్ టెన్నిస్, బాస్కెట్ బాల్ పోటీలు ఎల్లందు ఏరియాలో అక్టోబరు 15, 16 తేదీల్లో, కబడ్డీ అండ్ బాల్ బాడ్మింటన్ పోటీలు ఆర్‌జీ-1 ఏరియాలో అక్టోబరు 22, 23 తేదీల్లో, ఫుట్‌బాల్ పోటీలు మందమర్రి ఏరియాలో నవంబరు 5, 6 తేదీల్లో నిర్వహిస్తామని తెలిపారు. కల్చరల్ మీట్ కొత్తగూడెం ఏరియాలో నవంబరు 12, 13 తేదీల్లో, హాకీ పోటీలు మణుగూరు ఏరియాలో నవంబరు 19, 20 తేదీల్లో, క్యారమ్స్ అండ్ చెస్ పోటీలు భూపాలపల్లి ఏరియాలో నవంబరు26, 27 తేదీల్లో, అథ్లెటిక్స్, స్విమ్మింగ్, త్రోబాల్(మహిళలు) పోటీలు ఆర్‌జీ-3 ఏరియాలో డిసెంబరు 10, 11 తేదీల్లో, క్రికెట్ పోటీలు బెల్లంపల్లి ఏరియాలో డిసెంబరు 17, 19 తేదీల్లో నిర్వహించనున్నారు. కోల్ ఇండియా ఇంటర్ టోర్నమెంట్ షెడ్యూల్‌ను అనుసరించి సింగరేణిలో కూడా షెడ్యూల్ మారవచ్చని తెలిపారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

హాజీపూర్, ఆగస్టు 21: మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన సాంబారి పోచ య్య (58) అనే వ్యక్తి మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతిచెందినట్లు ఎస్‌ఐ సురేష్ తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల ప్రకారం పోచయ్య ఈ నెల 19న రాత్రి మద్యం మైకంలో గడ్డి మందు తాగాడు. కుటుంబీకులు మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతిచెందాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

లాభాల వాటా ప్రకటించాలి

శ్రీరాంపూర్, ఆగస్టు 21: గత ఆర్థిక సంవత్సరం ప్రకటించిన లాభాలకు సంబంధించిన వాటా ఇంతవరకు తేల్చకపోవడం సరికాదని, వెంటనే ప్రకటించాలని టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి కె. సురేందర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గతంలో ఏప్రిల్ మొదటి వారం, రెండవ వారంలో లాభాల వాటా ప్రకటన వెలువడేదని తెలిపారు.

నీలుగాయిని హతమార్చిన నిందితుల అరెస్టు

చెన్నూరు, ఆగస్టు 21 : మండలంలోని బుద్దారం గ్రామ అటవీ ప్రాంతంలో నీలుగాయిని హతమార్చి మాంసం విక్రయిస్తున్న ముఠాను అరెస్టు చేసినట్లు చెన్నూరు అటవీ రేంజ్ అధికారి అప్పలకొండ తెలిపారు. బుధవారం అటవీ రేంజ్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. మండలంలోని చింతలపల్లి గ్రామ సమీపంలోని వే బ్రిడ్జి వద్ద అటవీ జంతువు మాంసం విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు అక్కడకు సిబ్బందితో కలిసి వెళ్లి మాంసం విక్రయిస్తున్న చింతలపల్లి గ్రామానికి చెందిన నైతం జనార్దన్, నైతం సంపత్, చాకటి లస్మయ్యలను అదుపులోకి తీసుకుని విచారించామని తెలిపారు. బుద్దారం గ్రామానికి చెందిన కడాల ప్రవీణ్, హర్ష బానేష్ అనే ఇద్దరు వ్యక్తులు బుద్దారం అటవీ ప్రాంతంలో వేట కుక్కలతో వేటాడి నీలుగాయిని హతమార్చి తమకు విక్రయించినట్లు వారు పేర్కొన్నారన్నారు. వన్య ప్రాణి వేటకు పాల్పడిన బానేష్, ప్రవీణ్, జనార్దన్, సంపత్, లస్మయ్యలపై వన్యప్రాణి చట్టం కింద కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చగా ఐదుగురికి జడ్జి 14 రోజుల పాటు రిమాండ్ విధించినట్లు ఆయన తెలిపారు. డిప్యూటి రేంజర్ ప్రభాకర్, సెక్షన్ అధికారి రాజేష్, బీట్ అధికారులు శ్రీకాంత్, జ్యోత్స్నలు పాల్గొన్నారు.

క్రిష్ణకాలనీలో పట్టపగలే చోరీ

శ్రీరాంపూర్, ఆగస్టు 21: శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రిష్ణకాలనీలో బుధవారం పట్టపగలే దొంగతనం జరిగింది. ఎస్‌ఐ సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం... నవీన్ అనే సింగరేణి కార్మికుడు ఆర్‌కే-6 గనిలో పనిచేస్తూ ఎస్‌బి-77 క్వార్టర్‌లో కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నాడు. నవీన్ ఉదయం షిఫ్ట్ విధులకు వెళ్లగా, ఆయన భార్య రమాదేవి ఇంటికి తాళం వేసి తన కూతురుకు లంచ్‌బాక్స్ ఇచ్చేందుకు పాఠశాలకు వెళ్లింది. దొంగలు ఇంటి వెనుక తలుపులు పగులగొట్టి 20 తులాల వెండి, 8 తులాల బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

వారం రోజుల తేడాతో రెండు ఈతలు

- రెండు దూడలకు జన్మనిచ్చిన గేదె



నెన్నెలలో బర్రెకు పుట్టిన రెండు దూడలు

నెన్నెల, ఆగస్టు 21: నెన్నెలకు చెందిన పల్ల చిన్నన్న అనే రైతుకు చెందిన గేదె వారం రోజుల తేడాతో రెండు ఈతలు ఈని అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. వారం రోజుల కిందట ఓదూడ పుట్టింది. బుధవారం మరో దూడ పుట్టింది. దీంతో యజమాని, గ్రామస్థులు ఆశ్చర్యానికి లోనవుతున్నారు. దూడలు, బర్రె ఆరోగ్యంగా ఉన్నాయని రైతు తెలిపాడు. బర్రెలలో రెండు దూడలకు జన్మనివ్వడం అసాధరణ విషయం. అటువంటి సంఘటన జరిగినా గంటల వ్యవధిలోనే రెండు దూడలు జన్మిస్తాయి. గేదెలో రెండు అండాలు ఉండి ఒకటి ముందుగా, మరోటి కొంచం ఆలస్యంగా అభివృద్ధి చెందడంతో కొన్ని రోజుల తేడాతో పశువులు రెండింటికి జన్మనిస్తాయని బెల్లంపల్లి పశు వైద్యాధికారి డాక్టర్ దిలీప్ చెప్పారు. ఇలా చాలా అరుదుగా జరుగుతుందని ఆయన వివరించారు.

గంజాయి విక్రయిస్తున్న ఐదుగురి అరెస్టు

చెన్నూరు, ఆగస్టు 21 : చెన్నూరు ప్రాంతంలో గంజాయిని విక్రయిస్తున్న ఐదుగురిని అరెస్టు చేసినట్లు సీఐ రవీందర్ తెలిపారు. సీఐ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. పోలీసు పెట్రోలింగ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం కిష్టంపేట గ్రామ శివారులో తనిఖీలు చేస్తుండగా అనుమానస్పదంగా తిరుగుతున్న ఐదుగురు యువకులను అదుపులోకి తీసుకుని వారిని తనిఖీ చేయగా వారి వద్ద నుంచి 90 గ్రాముల గంజాయి లభ్యమైనట్లు చెప్పారు. వారిని విచారించగా చెన్నూరు పట్టణం, కిష్టంపేట గ్రామానికిచెందిన జనగామ రంజిత్, సయ్యద్ అజ్జు, దాసరి అరుణ్, జాడి సాయిపవన్, ఎండీ తోఫిక్‌లు ఒక ముఠాగా ఏర్పడి చెన్నూరు పట్టణం, కిష్టంపేట గ్రామంలో గంజాయి విక్రయిస్తున్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి మూడు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున సీజ్ చేశామన్నారు. ఐదుగురు యువకులపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎవరైనా గంజాయి, గుట్కా, గుడుంబా తయారీ వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఎస్‌ఐ సుబ్బారావు పాల్గొన్నారు.

ఇద్దరిపై కేసు

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 21: మాతా శిశు ఆస్పత్రి ఆవరణలో బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేశామని పట్టణ సీఐ బన్సీలాల్ తెలిపారు. మద్యం సేవించి ఆస్పత్రిలోకి వచ్చిన వారిని బయటకు పంపించడంతో పాటు ఆస్పత్రిలో ఉన్న వారికి కౌన్సెలింగ్ ఇచ్చామని సీఐ వెల్లడించారు.

పారిశుధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

జైపూర్, ఆగస్టు 21: గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు అన్నారు. మండలంలోని కిష్టాపూర్ , వేలాల, పౌనూరు, శివ్వారం గ్రామ పంచాయతీలను బుధవారం ఆయన సందర్శించారు. పారిశుధ్య పనులను పరిశీలించి గ్రామాల్లో చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని కార్యదర్శులను ఆదేశించారు. కిష్టాపూర్ గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాలు పడేసినందుకు గాను షాపు యాజమానికి రూ. 2 వేల జరిమానా విధించారు. ఆయన వెంట ఎంపీవో శ్రీపతి బాపు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

ఆర్యవైశ్య సంఘ బలోపేతానికి కృషి చేయాలి



ఎన్నికైన ఆర్యవైశ్య సంఘం

కాగజ్‌నగర్, ఆగస్టు 22: ఆర్యవైశ్యసంఘ బలోపేతానికి అంతా కృషిచేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు నలాస్నకు కాంతయ్య, జిల్లా అధ్యక్షుడు గుల్బం చక్రపాణి అన్నారు. బుధవారం కాగజ్‌నగర్ పట్టణ ఆర్యవైశ్య సంఘ కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారమహోత్సవం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులకు వారు శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా కమిటీలో అధ్యక్షుడిగా కేశెట్టి శంకరయ్య, ప్రధానకార్యదర్శిగా తూడూరు శివప్రసాద్, కోశాధికారిగా కంభంపాటి వేణుగోపాల్, సయుక్త కార్యదర్శిగా సత్యనారాయణ, ప్రచారకార్యదర్శిగా బుద్దా రాజేంద్రప్రసాద్ ఎన్నికయ్యారు. అలాగే యువజన సంఘం అధ్యక్షుడుగా గోరంట్ల అరుణ్‌కుమార్, ప్రధానకార్యదర్శిగా విజయ్ ప్రకాష్, కోశాధికారిగా రాచకొండ సంతోష్‌కుమార్, పీఆర్వోగా అల్లంకి శివకుమార్ ఎన్నికయ్యారు. ఆర్యవైశ్య మహిళ సంఘం అధ్యక్షురాలిగా వంగల అన్నపూర్ణ, ప్రధానకార్యదర్శిగా రాచర్ల విజయలక్ష్మి, కోశాధికారిగా రమాదేవి, సంయుక్త కార్యదర్శి బుద్దాజ్యోతి, ప్రచారకార్యదర్శిగా కొలిపాక సదాలక్ష్మి ఎన్నికయ్యారు. ఎన్నికైన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు చిలువేరు సత్యనారాయణ, పాలెపు మురళీధర్, కాసం శ్రీనివాస్, రాచకొండ గిరిష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు: ఆర్డీవో

రెబ్బెన, ఆగస్టు 22: రెబ్బెన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రుణాలు తీసుకొని నష్టం జరిగిన రైతులకు తప్పకుండా న్యాయం జరిగేట్టు చూస్తామని ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర రావు తెలిపారు. బుధవారం ప్యాక్స్ కార్యాలయానికి వచ్చి విచారణ ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడారు. రుణ మాఫీ విషయంలో నష్ట పోయిన రైతులకు న్యాయం చేస్తామన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఎంక్వైరీ చేశారు. మూడు రోజుల్లో పూర్తి నివేదికలను జిల్లా కలెక్టర్‌కు అందించేందుకు అన్నీ చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. అలాగే బాధ్యులపై కూడా శాఖపరమైన చర్యలు కూడా తీసుకుంటామని తెలిపారు. అసిస్టెంట్ రిజిస్టర్ అనంత లక్ష్మి పూర్తి వివరాలు తీసుకుంది. వీరి వెంట తహసిల్దార్ రాంమోహన్ రావు, సిబ్బంది ఉన్నారు.

గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

రెబ్బెన, ఆగస్టు 22: గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని రెబ్బెన సీఐ చిట్టిబాబు తెలిపారు. బుధవారం గణేష్ మండపాల నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కులమత విభేదాలు లేకుండా ప్రశాంతంగా పండుగను జరుపుకోవాలన్నారు.

భూగర్భ జలాలు పెంచేందుకు కృషి

కెరమెరి, ఆగస్టు 21: జోడేఘాట్‌లో భూగర్భజలాలు పెంచెందేందుకు కృషి చేస్తున్నట్లు ఎంపీడీవో అంజద్‌పాషా తెలిపారు. బుధవారం ఆయన జోడేఘాట్ గ్రామాన్ని సందర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో భూగర్భజాలు అడుగంటాయని భూగర్భజలాలు పెంచేందుకు నీటి కుంటలు, చెరువులు ఉపాధిహామీ ద్వారా నిర్మించనున్నట్లు తెలిపారు. అనంతరం మండలపరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఏపీఎం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలి

జైనూర్, ఆగస్టు 21: గ్రామాల్లో విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని డీఆర్డీవో పీడీ బానోత్ దత్తారావ్ అన్నారు. మండల కేంద్రాన్ని బుధవారం ఆయన సందర్శించి లేండిజాల గ్రామంలో మొక్కలు నాటారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు విశ్వనాథ్, మాజీ సర్పంచ్ పూసం రాము తదితరులు పాల్గొన్నారు.

మండలాల్లో బంద్ సంపూర్ణం, ప్రశాంతం



వాంకిడిలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దళిత సంఘం నాయకులు



బెజ్జూరులో ఆర్టీసీ బస్సు ఎదుట నిరసన తెలుపుతున్న నాయకులు

వాంకిడి/బెజ్జూరు/సిర్పూర్(టి)/జైనూర్/కాగజ్‌నగర్, ఆగస్టు 21:ఎస్సీఎస్టీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు నిరసనగా బుధవారం దళిత సంఘాలు ఇచ్చిన భారత్ బంద్ మండలాల్లో సంపూ ర్ణంగా జరిగింది. వ్యాపార సంస్థలు, ప్రైవేట్, ప్రభుత్వ విద్యాసంస్థలు బంద్ పాటించాయి. బంద్‌తో ప్రజలు తీవ్రఇబ్బందులకు గురయ్యారు. వాంకిడిలో అంబేద్కర్ యువజనసంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. బెజ్జూరులో మండల పర్యటనకు వచ్చిన కలెక్టర్ వెంకటేష్ దోత్రేకు నాయకులు వినతిపత్రం అందజేశారు. జైనూరులో దళిత సంఘాల నాయకులు రాస్తారోకో నిర్వహించారు. దళిత సంఘాల నాయకులు కాంబ్లే అశోక్, బాబా సాహెబ్ మాట్లాడుతూ కలిసిమెలిసి జీవిస్తున్న ఎస్సీలను వర్గీకరించడం అన్యాయ మన్నారు. కాగజ్‌నగర్‌లో పలువురు నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను వెంటనేఆపేయాలన్నారు.ఇది ముమ్మాటికి ఎస్సీలలో చిచ్చుపెట్టె దుశ్చర్యని ఆరోపించారు. సిర్పూర్(టి)లో అంబేద్కర్‌సంఘం నాయకులు విలాస్,దేవిదాస్,గణేష్,తులసీరాం,విక్రం, వసంత్‌రావు, రమేష్, కుశాల్, అశోక్, మహదేవ్ తదితరులు ర్యాలీనిర్వహించారు. జైనూరులోజరిగిన కార్యక్రమంలో దళితసంఘాల నాయకులు కాంబ్లే నాగోరావ్, భుతాలెకిరణ్, వెంకటి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు పంపించాలి

బెజ్జూరు, ఆగస్టు 21: జిల్లాలో 317జీవో ద్వారా వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు బదిలీచేయాలని పీఆర్టీయూ జిల్లాఅధ్యక్షుడు శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండలంలోని సలుగుపల్లి, పాపన్నపేట జడ్పీపాఠశాలల్లో పీఆర్టీయూ సభ్యత్వనమోదు చేపట్టారు. అనంతరం మండల కార్యవర్గంను ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తిరుపతి, ప్రధానకార్యదర్శిగా సుభాష్, అసోసియేట్ అధ్యక్షుడిగా విజయస్, మహిళా ఉపాధ్యక్షురాలిగా అనసూయ, కార్యదర్శిగా ఆయేషాఅంజుంను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంతోష్, రాహుల్, సమత, కవిత, శ్రీలత, జితేందర్ పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి

బెజ్జూరు, ఆగస్టు 21: వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని ఏపీ ఎంవో ఉద్దవ్ అన్నారు. బుధవారం మండలంలోని సలుగుపల్లి, సోమినిగ్రామాల్లోని ఆశ్రమ పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ వర్షాలు కురిసి వ్యాధులు పెరుగుతున్నందున ఉపా ధ్యాయులు విద్యార్థుల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏ చిన్న సమస్యవచ్చినా తక్షణమే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. మెనూ ప్రకారం భోజనాన్ని వడ్డించాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేవారు.

శ్రీ రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు

కాగజ్‌నగర్, ఆగస్టు 21:: పట్టణంలో శ్రీరాఘవేంద్ర స్వామి 353వ ఆరాధన మహత్సోవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుప్రబాత సేవ, అష్టోత్తర పారాయణం, పంచామృత అభిషేకం, తులసి అర్చన తదితరులు కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంచి పెట్టారు.

'సీఈవోను తొలగించాం'

రెబ్బెన , ఆగస్టు 22: రెబ్బెన సహకార సంఘం సొసైటీ సీఈవో సంతోష్ తొలగించినట్టు సొసైటీ సభ్యులు పేర్కొన్నారు. బుధవారం స్థానికంగా సహకార సంఘ సమావేవం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ రెండ్రోజులుగా రైతులు ఆందోళనలు చేస్తున్న నేపథ్యంలో డీసీవో ఇచ్చిన ఉత్తర్వులు ఆదేశాల మేరకు సీఈవో సంతోష్‌ను తొలగించామన్నారు. సమావేశంలో సంఘం చైర్మన్ కర్నాథం సంజీవ్‌కుమార్, వైస్‌చైర్మన్ రంగు మహేష్ గౌడ్, సభ్యులు పాల్గొన్నారు.

అగర్‌గూడలో వైద్యశిబిరం



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

పెంచికలపేట, ఆగస్టు 21: మండలంలోని అగర్ గూడ గ్రామంలో ప్రభుత్వప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో బుధవారంవైద్యశిబిరాన్ని నిర్వహించారు.11మంది రక్త నమూనాలు సేకరించారు. మొత్తం 57మందికి మందులు పంపిణీచేశారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ మాధురి, హెచ్‌ఏ ధర్మారావు, ఏఎన్ఎం లక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రభలకుండా చూడాలి..

లింగాపూర్: సీజనల్‌వ్యాధులు ప్రభలకుండా చూడాలని మండల ప్రత్యేకాధికారి సురేష్ అన్నారు. బుధవారం ఆయన ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని అధికారులతో సమీక్షసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రతిగ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. అనంతరం మండలకేంద్రంలోగల ఆసుపత్రిని, పాఠశాలను, కస్తుర్బా బాలికల విద్యాలయాన్ని సందర్శించిపరిస్థితులు అడిగితెలుసుకున్నారు. ఆయనవెంట ఎమ్మార్వో రాజేంద్రప్రసాద్‌వర్మ, ఎంపీడీవో రామేశ్వర్, ఎంపీవోశ్రీనివాస్, ఏపీవోచంద్రయ్య ఉన్నారు.

'వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి'

వాంకిడి/చింతలమానేపల్లి, ఆగస్టు 21: ఐకేపీ వీవోఏలను సెర్ప్‌ఉద్యోగులుగా గుర్తించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు రమ, కార్యదర్శి జ్యోతి డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా రూ.26వేల వేతనం ఇవ్వాలని, సమ్మెకాలం డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. వాంకిడిలో జరిగిన కార్యక్రమంలో ఆసంఘం అధ్యక్ష, కార్యదర్శులు సంతోష్, జుగాదిరావు, రాజేశ్వరి, శంకరమ్మ, యశోద, ధన్‌రాజ్, గోవర్ధన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చింతలమానేపల్లి కార్యవర్గం: అనంతరం కార్యవర్గంను ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మధుకర్, మల్లయ్య, కోశాధికారిగా స్వప్న, ఏమాజీ, బాపు, తిరుపతి, మహేష్, సంతోష్, రజితను ఎన్నుకున్నారు.

మండల సర్వసభ్య సమావేశం వాయిదా

దహెగాం, ఆగస్టు 21: ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం అనివార్య కారణాల వల్ల వాయిదా వేసినట్లు ఎంపీడీవో తెలిపారు. తిరిగి నిర్వహించే తేదీని ప్రకటిస్తామన్నారు.

సమీక్షలు.. సమస్యల పరిష్కార వేదికలుగా నిలవాలి

● ప్రత్యేకాధికారి ప్రభాకర్




మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి ప్రభాకర్

పెంచికలపేట, ఆగస్టు 21: మండల సమావేశాలు సమస్యల పరిష్కార వేదికలుగా నిలవాలని మండల ప్రత్యేకాధికారి ప్రభాకర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతువేదికలో మండలపరిషత్ సమావేశం న్విహించారు. ఈ సందర్భంగా పలురువు అధికారులు తమ నివేదికలను సభముందు ఉంచారు. ఎఫ్ఆర్వో అనీల్‌కుమార్ మాట్లాడుతూ రేంజ్‌పరిధిలో 95హెక్టార్లలో లక్షమొక్కలు నాటామని తెలిపారు. ఏవో రామకృష్ణ మాట్లాడుతూ రుణమాఫీ కార్యక్రమం జరుగుతుందని, రుణమాఫీకాని రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. నూతనంగా గిరిజన గ్రామాల్లో మూడుఅంగన్‌వాడీ భవనాలు మంజూరైనా రోడ్డుమార్గం సరిగ్గాలేక ఎవరు కూడా నిర్మాణపనులు చేయడానికి ముందుకు రావడం లేదని సూపర్‌వైజర్ హసీనా సభదృష్టి తీసుకువచ్చారు. అనంతరం ప్రత్యేకాధికారి ప్రభాకర్ మాట్లాడుతూ మండలాన్ని అభివృద్ధిపథంలో నడపడానికి అధికారులందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన అన్నారు. సమావేశంలో ఎంపీడీవో ఆల్బర్ట్, తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఎఫ్ఆర్వో అనీల్‌కుమార్, పశువైద్యాధికారి రాకేష్, వైద్యాధికారి చెరిన్, ఎంఈవో రమేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ చేరుకున్న ధర్ము పాదయాత్ర

భగత్‌నగర్, ఆగస్టు 21: తమప్రాంత అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డిని కలిసేందుకు ఓ సామాజిక కార్యకర్త గాంధేయమార్గంలో పాదయాత్ర చేపట్టాడు. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని తిర్యాణి మండలకేంద్రానికి చెందిన పెందోర్ ధర్ము అనేసామాజిక కార్యకర్త గాంధీ వేషధారణతో పాదయాత్రగా బయలుదేరి కరీంనగర్ బస్టాండ్‌కు చేరుకున్నాడు. ఇక్కడినుంచి హైదరాబాద్ వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి తమప్రాంతంలో రోడ్ల అభివృద్ధిపై విన్నవించనున్నన్నట్లు ధర్ము తెలిపారు.



సీఎంను కలిసేందుకు వెళ్తున్న పెందోర్ ధర్ము

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

మంచిర్యాల

జిల్లా వార్తలు

5

గురువారం 22 ఆగస్టు 2024





బెల్లంపల్లిలోని వంద పడకల ఏరియా ఆస్పత్రి

పారిశుధ్య పనులు పకడ్బందీగా నిర్వహించాలి

- కలెక్టర్ కుమార్ దీపక్



వృద్ధురాలితో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

దండేపల్లి, ఆగస్టు 21: పారిశుధ్య పనులు పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. దండేపల్లి మండలంలోని దండేపల్లి, లింగాపూర్ గ్రామాల్లో బుధవారం ఆయన పర్యటించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలను సందర్శించి హాజరు పట్టికలు, పాఠశాల పరిసరాలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగులకు సరైన వసతులు అందేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. లింగాపూర్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు గణితం, ఇంగ్లిషు సబ్జెక్టులను బోధించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి, మరమ్మతు పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అంగన్ వాడీ కేంద్రంలో గర్భిణులు, పిల్లలకు సమయానుకూలంగా పోషకాహారం అందించాలన్నారు. రైతు వేదికను సందర్శించి రైతు రుణమాఫీ ప్రక్రియ, రైతుల సమస్యల పరిష్కారంపై వ్యవసాయ అధికారులు తీసుకుంటున్న చర్యలపై వ్యవసాయ అధికారులు, రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయం నూతన భవనం పనులను చూశారు. పల్లె దవాఖానను సందర్శించి సీజనల్ వ్యాధులు, విష జ్వరాల వ్యాప్తిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని, ఆయా విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకు శాఖను సందర్శించి రైతు రుణమాఫీ అమలు తీరును పరిశీలించారు.

నేరాల నియంత్రణకే కార్డన్‌సెర్చ్

కన్నెపల్లి, ఆగస్టు 21: నేరాల నియంత్రణకే కార్డన్‌సెర్చ్ నిర్వహిస్తున్నామని తాండూర్ సీఐ కుమారస్వామి అన్నారు. మండలంలోని ముత్తాపూర్ గ్రామంలో బుధవారం కన్నెపల్లి ఎస్ఐ గంగారాంతో కలిసి కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఇళ్లల్లో సోదాలు చేసిన సరైన వాహన పత్రాలు లేని 54 ద్విచక్రవాహనాలను , 2 ఆటోలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామాల్లోని యువత గంజాయి, మద్యం, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. వాహనాలను అతి వేగంగా, మద్యం సేవించి నడపకూడదన్నారు. డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడితే జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందన్నారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వవద్దన్నారు. వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలను కలిగి ఉండాలన్నారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. యువత క్రీడల్లో రాణించాలన్నారు. అనంతరం పలువురితో వాహనాల పెండింగ్ చలాన్‌లను కట్టించారు. కార్యక్రమంలో పోలీసులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మెగా ప్లాంటింగ్ ప్రోగ్రాం ప్రారంభించిన జీఎం

రామకృష్ణాపూర్, ఆగస్టు 21 : మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ 75వ వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం ఆదేశాల మేరకు బుధవారం మెగా ప్లాంటింగ్ ప్రోగ్రామ్‌ను రామకృష్ణాపూర్ ఓపెన్ కాస్ట్ గనిలో మొక్కలు నాటి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్‌ఓటు జీఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఐటీయూసీ మందమర్రి ఏరియా బ్రాంచ్ సెక్రెటరీ సలేంద్ర సత్యనారాయణ, ఏఐటియుసి యూనియన్ సెంట్రల్ సెక్రటరీ అక్బర్ అలీ, ఏఐటియుసి బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, సిఎంఓఏఐ ప్రెసిడెంట్ రమేష్, ఆర్‌కెపి ఓసి ప్రాజెక్టు ఆఫీసర్ గోవిందరావు, ఫారెస్ట్ అధికారి రమణారెడ్డి, మేనేజర్ సుధీర్, జయవంతరావు, జక్కులవార్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట నిరసన

- రుణమాఫీ హామీ వెంటనే అమలు చేయాలని డిమాండ్



కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న కిసాన్ సంఘ్ నాయకులు

నస్పూర్, ఆగస్టు 21: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ అనుబంధ భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో నస్పూర్‌లోని సమీకృత కలెక్టరేట్ ఎదుట బుధవారం రైతులు, నాయకులు నిరసన వ్యక్తం చేశారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అదనపు కలెక్టర్ మోతిలాల్‌కు అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి నేడు రుణమాఫీ కోసం రేషన్ కార్డు, ఆధార్ కార్డుల మెలికలు పెట్టి రైతులను ఇబ్బందులకు గురి చేసిందన్నారు. ఏటువంటి షరతులు లేకుండా రుణమాఫీని పూర్తి స్థాయిలో అమలు చేయాలని కోరారు. కార్యక్ర మంలో భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు గుంటక సత్యనారాయణ రెడ్డి, నాయకులు గోలి రామన్న, ముక్కెర సురేష్, రవీందర్ రెడ్డి, వెంకటేశ్, లక్ష్మయ్య, భీమన్న, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కళాజాతా

దండేపల్లి, ఆగస్టు 21: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరుపై మ్యాదరిపేట బస్టాండ్‌లో బుధవారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు కళాజాతా ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టీం లీడర్ లావుడ్యా రమేశ్, కళాకారులు ముల్కల్ల మురళీ, పోశం, శ్రీనివాస్, కిష్టయ్య, సత్యనారాయణ, కృష్ణ. రవీందర్, నాగలక్ష్మి, సంధ్య పాల్గొన్నారు.

వ్యాధుల పంజా

- విజృంభిస్తున్న వైరల్ జ్వరాలు
- దగ్గు, జలుబు, జ్వరంతో సతమతం
- ప్రభుత్వ ఆస్పత్రుల్లో సిబ్బంది కొరత
- అరకొర వైద్య సేవలతో రోగుల అవస్థలు



బెల్లంపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులు

జిల్లాలో వ్యాధులు పంజా విసురుతున్నాయి. వైరల్ జ్వరాలతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో తగినంత వైద్యులు, సిబ్బంది లేక పోవడంతో రోగులకు ఇబ్బందులు తప్పడం లేదు. అత్యవసర పరిస్థితులు ఉంటే ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి చికిత్స పొందుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో పదుల సంఖ్యలో జ్వరాల బారిన పడడం ఆందోళన కలిగిస్తోంది.

బెల్లంపల్లి, ఆగస్టు 21: వర్షాకాలం నేపథ్యంలో కలుషిత నీరు, పరి సరాల అపరిశుభ్రతతో జిల్లాలో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. దోమల బెడదతో ప్రజలు డెంగీ, టైఫాయిడ్, మలేరియా తదితర విష జ్వరాల బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలో పలువురు ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్లి వైద్య సేవలు పొందాలంటే పూర్తిస్థాయిలో వైద్యులు లేకపోవడంతో రోగులు అవస్థలు పడుతున్నారు. జిల్లాలోని ప్రతి ఆస్పత్రిలో వైద్యులు, సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉండడంతో రోగులు అర కొర వైద్య సేవలతో అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పూర్తిస్థాయిలో వైద్యం అందక పోవడంతో ప్రైవేటు ఆస్పత్రులకు పరుగులు పెడుతూ ఆర్థికంగా నష్టపోతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలందించి పూర్తి స్థాయిలో వైద్యులను నియమించేందుకు ప్రజాప్రతి నిధులు కృషి చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ప్రైవేటు ఆస్పత్రులకు రోగులు..

జిల్లాలో విష జ్వరాలతో బాధపడుతూ ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్లినప్పటికీ మెరుగైన వైద్యం అందక పోవడంతో ప్రజలు ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లక తప్పడం లేదు. ఎక్కువగా పేద, మధ్య తరగతి ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్తుండడంతో ఆస్పత్రుల్లో వేల రూపాయల ఫీజులు కడుతూ ఆర్థికంగా నష్టపోతున్నారు. జిల్లాలోని ఏ ప్రైవేటు ఆస్పత్రిని చూసినా రోగులు పెద్ద సంఖ్యలో కనబడుతున్నారు. ఇదే అదనంగా

పెరిగిన ఓపీ..

జిల్లాలో రోజు రోజుకు ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో జ్వరాలతో చేరుతున్న వారి సంఖ్య పెరిగిపోతోంది. ఆస్పత్రుల్లో మామూలు రోజుల్లో ప్రతి రోజు వంద ఓపీలు ఉండగా ప్రస్తుతం 250 నుంచి 300ల వరకు ఓపీలు ఉంటున్నాయి. ఇటీవల సీజనల్ వ్యాధులపై సంబంధిత వైద్య శాఖ అధికారులు జిల్లావ్యాప్తంగా జ్వరాల సర్వే చేపట్టగా 2 వేల మంది జ్వరాల బారిన పడినట్లు గుర్తించారు. అలాగే డెంగీ కేసులు సైతం 53 నమోదయ్యాయి. మరికొంత మంది జ్వరాల బారిన పడిన వారి రక్తనమూనాలను పరీక్షల కోసం తీసుకువెళ్లారు. పారిశుధ్యం లోపించడంతో పాటు దోమకాటుతో జ్వరాలు వస్తున్నాయి. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా జ్వరాల బారిన పడుతున్నారు.

కొందరు ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలు అందిన కాడికి దండుకుంటున్నారు. ఏకంగా కొందరైతే ప్లేట్‌లెట్స్ పడిపోయాయని భయపెడుతూ ఎక్కువ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లాలోని కొన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో సర్జరీలు, ముఖ్యమైన చికిత్సలు అందకపోవడం, సరైన వైద్యులు, సిబ్బంది లేక పోవడంతో ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. వైరల్ ఫీవర్‌తో ప్రైవేటు ఆసుపత్రిలో చేరిన ఒక్కో పేషెంట్‌కు రోజుకు మందులు, ఓపీ ఫీజు, వివిధ పరీక్షల పేరుతో రూ. 2 వేల నుంచి 3 వేల వరకు వసూలు చేస్తున్నారు. పూర్తి స్థాయిలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బందిని నియమించి మెరుగైన వైద్యం అందించాలని ప్రజలు కోరుతున్నారు.

సరిపడా సిబ్బందిని నియమించాలి..

వెంకటేష్, బెల్లంపల్లి



ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరిపడా సిబ్బందిని నియమించాలి. ప్రజా ప్రతినిధులు ఆస్పత్రుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలి. గ్రామీణ ప్రాంత, పేద, మధ్య తరగతి ప్రజలు ప్రైవేటు ఆస్పత్రిలో వైద్యం కోసం వెళితే వేల రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలి.

ఆర్థికంగా ఇబ్బందులు..: శ్రీనివాస్, బెల్లంపల్లి



ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులు లేకపోవడంతో ఆరోగ్య సమస్యలు వస్తే ఆర్థికంగా ఇబ్బందులు ఎదురైనా ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. జిల్లాలో చెన్నూరు, బెల్లంపల్లి ఆస్పత్రులను అప్‌గ్రేడ్ చేసినప్పటికీ పూర్తిస్థాయిలో వైద్యులు, సిబ్బంది లేకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధి కారులు తగిన చర్యలు తీసుకోవాలి.

సిబ్బంది కొరత..

జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సిబ్బంది కొరతతో రోగులకు అరకొర వైద్య సేవలందుతుండడంతో ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలోని బెల్లంపల్లి, చెన్నూరులోని 30 పడకల ఆస్పత్రులను గత ప్రభుత్వం వంద పడకల ఆస్పత్రులుగా అప్‌గ్రేడ్ చేసింది. ఇందుకు తగినట్లుగా కోట్ల రూపాయల వ్యయంతో నూతన ఆస్పత్రులను సైతం నిర్మించింది. ఆస్పత్రి హోదా పెరిగినప్పటికీ వైద్యులను నియమించలేదు. బెల్లంపల్లిలోని ప్రభుత్వ వంద పడకల ఆస్పత్రిలో మొత్తం వైద్యులు, వైద్య సిబ్బంది 62 మంది అవసరం ఉండగా కేవలం 28 మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. మరో 34 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే చెన్నూరు 30 పడకల ఆస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్‌గా చేశారు. 30 పడకలకు సంబంధించిన వైద్యులు సిబ్బంది ఉన్నారు. వంద పడకల ఆస్పత్రిలో సేవలందించేందుకు 27 మంది వైద్యులు, వైద్య సిబ్బంది అవసరం ఉన్నప్పటికీ ఇప్పటి వరకు నియమించలేదు.

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో వివిధ విభాగాల్లో 80 వైద్యులు, సిబ్బందికి సంబంధించిన నియామకాలు ఖాళీగా వెక్కిరిస్తున్నాయి. జిల్లాలోని మండలాల్లోని ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె దవాఖానాల్లో సైతం వైద్య సిబ్బంది కొరత వేధిస్తుండడంతో ప్రజలకు మెరుగైన వైద్యం అందడంలేదు. అలాగే పలువురు వైద్యులు డిప్యూటేషన్ కింద విధులు నిర్వహిస్తుండడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. చెన్నూరు, బెల్లంపల్లిలో వంద పడకల ఆస్పత్రులు ప్రారంభించి మూడేళ్లు పూర్తవుతున్నా నేటి వరకు ఐసీయూ వార్డు ప్రారంభించలేదు. దీంతో ఎవరికైనా అత్యవసర వైద్యం అవసరమైతే ఇతర ప్రాంతాలకు రెఫర్ చేస్తున్నారు.



ఓపీ కోసం క్యూ

తప్పుడు ఆరోపణలు సహించం

- బీఆర్ఎస్ పాలన అవినీతిమయం

- ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి



కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి

చెన్నూరు, ఆగస్టు 21: బీఆర్ఎస్ నాయకులు తనపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి అన్నారు. చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హైడ్రా చట్టం ప్రకారం తనకు ఫామ్‌హౌస్ లేదన్నారు. బీఆర్ఎస్ నాయకులు తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. దమ్ముంటే ఆరోపణలు నిరూపించాలని కేటీఆర్‌కు సవాల్ విసిరారు. ఒక వేళ ఆరోపణలు నిరూపించకపోతే కేటీఆర్‌పై పరువు నష్టం దావా వేస్తానన్నారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు కోట్లాది రూపాయలతో నిర్మించి ఆ నీటిని కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు తరలించుకుని వెళ్లారని విమర్శించారు. కేసీఆర్ పదేళ్ల పాలన మోసాలతోనే సాగిందన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం చెన్నూరులోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే 40 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల, ఎస్సీ బాలుర వసతి గృహాలను సందర్శించారు. భోజనం, ఇతర సౌకర్యాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం మెనూ ప్రకారం అందించాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట మాజీజడ్పీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి, నాయకులు హిమవంతరెడ్డి, రవికుమార్, సూర్యనారాయణ, బాపురెడ్డి, బాపగౌడ్, బషీరొద్దీన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కిష్టంపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఎమ్మెల్యే సందర్శించారు. కళాశాలలో నీటి కొరత ఉందని విద్యార్థులు తెలపడంతో స్పందించిన ఆయన ఎమ్మెల్యే నిధుల నుంచి బోర్‌వెల్‌కు నిధులు మంజూరు చేయించి పనులను ప్రారంభించారు. అధ్యాపకులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పట్వర్ధన్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

- మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

జైపూర్: మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి అన్నారు. మండల కేంద్రంలోని మహాలక్ష్మీ మండల సమాఖ్య కార్యాలయంలో బుధవారం ఇందిర మహిళ శక్తి కార్యక్రమంలో సూక్ష్మ రుణాల పంపిణీలో బాగంగా ప్రభుత్వం డీఆర్‌డీవో ద్వారా పంపిణీ చేసిన యూనిట్ల గురించి మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. మహిళా సంఘాలు వాటిని ఉపయోగించుకుని అభివృద్ధి చెందాలన్నారు. సూక్ష్మ రుణ పంపిణీ కార్యక్రమంలో బాగంగా త్వరగా యూనిట్లు మంజూరు చేసి వారి అభివృద్ధిలో భాగం కావాలని అధికారులకు సూచించారు. అనంతరం మొక్కలు నాటారు. పలువురు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం రసూల్‌పల్లె గ్రామంలో ఐకేపీ సభ్యురాలు ప్రభుత్వం నుంచి రుణం తీసుకుని ఏర్పాటు చేసిన మొబైల్ ప్లాంటోనియంను ప్రారంభించారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో కిషన్, ఎంపీడీవో సత్యనారాయణగౌడ్, ఐకేపీ ఏపీఎం రాజ్‌కుమార్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రిక్కుల శ్రీనివాస్‌రెడ్డి, విశ్వంభర్‌రెడ్డి, మంతెన లక్ష్మణ్, జక్కుల వెంకటేశం, నాయకులు పాల్గొన్నారు.

చెత్తాచెదారం ఎప్పటికప్పుడు తొలగించాలి

లక్షెట్టిపేటరూరల్, ఆగస్టు 21 : గ్రామాల్లో చెత్తాచెదారం ఎప్పటికప్పుడు తొలగించాలని ఎంపీడీవో సరోజ అన్నారు. మండలంలోని చందారం గ్రామంలో బుధవారం పర్యటించారు. అనంతరం లక్షెట్టిపేట పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలను మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్‌తో కలిసి పరిశీలించారు. బాలికల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కిచెన్ రూమ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వంటగదిని శుభ్రంగా ఉంచాలని , తాజా కూరగాయలతో ఆహారం వండాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్, ఏపీవో వెంకటరమణ, డాక్టర్ సుమలత, ప్రిన్సిపాల్ రమాకళ్యాణి, కార్యదర్శి శ్రీలత పాల్గొన్నారు.

చంపుతానని బెదిరించిన వ్యక్తికి ఐదేళ్ల జైలు శిక్ష

కన్నెపల్లి, ఆగస్టు 21: కన్నెపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి దాసరి శ్రీనివాస్, రాజన్నలను చంపుతానని బెదిరించిన పూదరి చంద్రశేఖర్‌కు ఐదు సంవత్సరాల జైలు శిక్ష , వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ మంచిర్యాల కోర్టు జడ్జి తీర్పునిచ్చనట్లు కన్నెపల్లి ఎస్ఐ గంగారాం తెలిపారు. 2022 సంవత్సరంలో శ్రీనివాస్, రాజన్నలు బైక్‌పై సుర్జాపూర్‌నుంచి తాండూర్ వపుకు వెళ్తుండగా పూదరి చంద్రశేఖర్ ట్రాక్టర్‌తో బైక్‌ను ఢీకొట్టాడు. దీంతో ఇద్దరికి గాయాలయ్యాయి. అనంతరం వారిని చంపుతానని చంద్రశేఖర్ గొడ్డలితో వారి వెంట పడగా భయంతో పరిగెత్తుకుంటూ వెళ్లి తప్పించుకున్నారు. అనంతరం శ్రీనివాస్, రాజన్నలు కన్నెపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్ఐ సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బుధవారం ప్రస్తుత ఎస్ఐ గంగారాం, కోర్టు కానిస్టేబుల్ గట్టయ్య, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మదన్‌మోహన్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా నేరం రుజువు కావడంతో మంచిర్యాల అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కమ్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి అర్పితమారంరెడ్డి నిందితుడు చంద్రశేఖర్‌కు ఐదు సంవత్సరాల జైలు శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చినట్లు తెలిపారు.

● సంక్షిప్తం..

డీజీపీని కలిసిన డీసీపీ

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 21: మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ ఇటీవల ఐపీఎస్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా బుధవారం డీజీపీ జితేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. 2009 గ్రూప్-1 ఆఫీసర్‌గా డీఎస్పీగా నియమితులైన భాస్కర్‌ను కేంద్ర హోంమంత్రి త్వశాఖ ఇటీవల కన్‌ఫర్డ్ ఐపీఎస్ అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

సీనియర్ సిటిజన్స్‌కు చేయూతనివ్వాలి

రామకృష్ణాపూర్, ఆగస్టు 21: ప్రభుత్వాలు సీనియర్ సిటిజన్స్‌కు అన్ని రకాలుగా చేయూతనివ్వాలని, అడ్వకేట్, తెలంగాణ బలహీనవర్గాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజలింగు మోతె అన్నారు. బుధవారం ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా రామకృష్ణాపూర్ పట్టణంలో సూపర్ బజార్ చౌరస్తాలో వారు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గంధం బాబురావు, మర్రి స్వామి, మాతంగి రాజయ్య, టి రమణారావు, రాగూర్ ధన్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరానికి స్పందన

మందమర్రిటౌన్, ఆగస్టు 21: పట్టణంలోని సీఈఆర్ క్లబ్‌లో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 136 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 50 మందికి కంటి అద్దాలు అవసరమని నిర్ధారించారు. ఆటో యూనియన్ అధ్యక్షుడు రాంబాబు మా ట్లాడుతూ లయన్స్‌క్లబ్ సహకారంతో శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. లయన్స్‌క్లబ్ చైర్మన్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

హాజీపూర్: మండలంలోని ముల్కల్ల గ్రామంలో బుధవారం లయన్స్‌క్లబ్ మంచి ర్యాల, లయన్స్‌క్లబ్ గోల్డెన్ జూబ్లీ సంయుక్తంగా రేకుర్తి లయన్స్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో క్యాంపు చైర్మన్ డేగ బాపు, లయన్స్‌క్లబ్ మంచిర్యాల ప్రెసిడెంట్ బాల్‌మోహన్, గోల్డెన్ జూబ్లీ ప్రెసిడెంట్ రాకేష్‌రెడ్డి, క్యాంపు టెక్నీషియన్ రియాజ్, డాక్టర్ సుధాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, కారోబార్ సత్యం తదితరులుపాల్గొన్నారు.

దరఖాస్తులు చేసుకోవాలి

ఏసీసీ, ఆగస్టు 21: కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేస్తున్న స్పెషల్ ఆఫీసర్, పీజీసీఆర్‌టీ, సీఆర్‌టీ, ఏఎన్‌ఎం, పీఈటీ, అకౌంటెంట్‌లు బదిలీ కోసం దరఖాస్తులు చేసుకోవాలని డీఈవో యాదయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22 నుంచి 23వ తేదీ వరకు స్కూల్‌ఈడీయూ.తెలంగాణ.ఇన్/ఐఎస్‌ఎంఎస్‌ఐలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

అక్రమంగా నిల్వ ఉంచిన కలప పట్టివేత

జన్నారం, ఆగస్టు 21: కవ్వాల టైగర్ జోన్‌లోని కిష్టాపూర్ గ్రామంలో బుధవారం గాజుల మల్లేశం ఇంట్లో నిల్వ ఉంచిన నాలుగు టేకు దుంగలను, 11 టేకు కర్రలను స్వాధీన పర్చుకున్నట్లు డిప్యూటీ ఆర్‌వో తిరుపతి తెలిపారు. వీటి విలువ రూ. 15,150 ఉంటుం దని తెలిపారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో

జన్నారం, ఆగస్టు 21 : పొన్కల్‌లోని ఆశ్రమపాఠశాలను బుధవారం ఎంపీడీవో శశికళ తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే బోజనాన్ని, తాగునీటిని పరిశీలించారు. కూరగాయలు, స్టాక్ రూంను తనిఖీ చేశారు. ఆమె వెంట ఎంపీవో, పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

'ఆరోపణలు మానుకోవాలి'

హాజీపూర్, ఆగస్టు 21: బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్‌పై చేస్తున్న అసత్య ఆరోపణలను మానుకోవాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మోడ పలుకుల తిరుపతి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో మండల అధ్యక్షుడు స్వామి, అశ్విన్‌రెడ్డి, సత్యనారాయణ, మల్లేష్, ప్రశాంత్, శ్రీనివాస్, సతీష్, రాజనర్సు, శ్రీనివాస్, తిరుపతి, నరేష్‌సతీష్, సాయి పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధం

- మాలమహానాడు నాయకుల నిరసన



మంచిర్యాలలో నిరసన తెలియజేస్తున్న మాలమహానాడు నాయకులు

ఏసీసీ, ఆగస్టు 21: ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు రాజ్యాంగ విరుద్ధమైన తీర్పునిచ్చిందని మాలమహానాడు నాయకులు అన్నారు. బుధవారం మాలమహానాడు ఆధ్వర్యంలో ఇచ్చిన భారత్‌బంద్ పిలుపులో భాగంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసి పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ డిపో గేటు ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మాలమహానాడు నాయకులు మాట్లాడుతూ 2004లో ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఎస్సీ, ఎస్టీ ఉపకులల వర్గీకరణ సాధ్యం కాదని రాజ్యాంగ విరుద్దమని తీర్పునిచ్చిందని గుర్తు చేశారు. సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా చేపట్టిన భారత్‌బం ద్‌లో ఆర్టీసీ, ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేటు సంస్థలు, వ్యాపార సముదాయాలు బంద్‌కు మద్దతు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుదీర్, సుధాకర్, శంకరయ్య, శ్రీనివాస్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా బుధవారం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఇచ్చిన బంద్ బెల్లంపల్లిలో విజయవంతమైంది. వ్యాపార సముదాయాలు, హోటళ్లు, ఇతర వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమితి నాయకులు కాంటా చౌరస్తా వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సమితి జాతీయ కార్యదర్శి కాసర్ల యాదగిరి, జిల్లా అధ్యక్షుడు కుంబాల రాజేష్ నాయకులు సబ్బని రాజనర్సు, చంద్రశేఖర్, ఆసాధి మధు, మద్దెల గోపి తదితరులు పాల్గొన్నారు.

నస్పూర్: ఎస్సీఎస్టీ వర్గీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన బంద్‌లో భాగంగా బుధవారం నస్పూర్‌లోని సీసీసీ కార్నర్ వద్ద అంబేద్కర్ విగ్రహం ఎదుట మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. వర్గీకరణ వద్దు, ఐక్యత ముద్దు అంటూ నినాదాలు చేసారు. కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోసిక మనోజ్‌కుమార్,గరిసె రామస్వా మి, జువ్వాజి నందయ్య, బాబురావు, పండగ శ్రీనివాస్, సుర్మిళ్ల కిరణ్, రాజ్‌కుమార్, నరహరి, శ్రావణ్, పండగ శ్రీధర్, సురేందర్ పాల్గొన్నారు.

లక్షెట్టిపేటరూరల్: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా లక్షెట్టిపేట పట్టణంలో బుధవారం చేపట్టిన బారత్‌బంద్ విజయవంతమైందని మాలమహా నాడు మండల అధ్యక్షుడు రవీందర్ తెలిపారు. కార్యక్ర మంలో నారాయణ, పురుషోత్తం, మల్లేష్, చిన్నయ్య, నరేష్, రవి, నరేష్, అశోక్, రాజలింగు, సత్తయ్య, రాజు, శాంతి, శ్రీనివాస్, కుమార్, మల్లేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లి: మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట మాల మహానాడు మండల సంఘం ఆధ్వర్యంలో నిరసన ఆందోళన చేపట్టారు. అనంతరం తహసీల్దార్ సంధ్యరాణికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మాల మహానాడు సంఘం మండల అధ్యక్షుడు మ్యాడా దయాకర్, రాపల్లి వసంత్, వివేక్, జీవన్, శ్రీనివాస్, మోహన్‌దాస్, దయాకర్, అఖిల్, రాజన్న, లక్ష్మణ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

జన్నారం: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన భారత్‌బంద్‌లో భాగంగా నేతకాని సంఘం నాయకులు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో జాడి గంగాధర్, రత్నం లక్ష్మణ్, మాణిక్యం, దుర్గం వసంత్, శంకర్, రాజన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.